# తెలుగులో
# కవితా విప్లవాల స్వరూపం

వెల్చేరు నారాయణరావు

ఎమెస్కో

# విషయసూచిక

మూడవ ముద్రణకి ముందుమాట

మొదటి ముద్రణలో

మామాట

పీఠిక

**సాంప్రదాయక సాహిత్యం**

ఒకటి : ఆశు సాహిత్యం 2

రెండు : పురాణ విప్లవం 26

మూడు : ప్రబంధ విప్లవం 43

**ఆధునిక సాహిత్యం**

నాలుగు : గురజాడ - అసంపూర్ణ విప్లవం 58

ఐదు : తిరుపతి వేంకటకవులు - మొదలుకాని విప్లవం 88

ఆరు : భావ విప్లవం 92

ఏడు : అభ్యుదయ విప్లవం 130

ఎనిమిది : దిగంబర కవిత్వం 157

తొమ్మిది : ప్రజలకోసం 171

పది : ముగింపు - కవితా విప్లవాల స్వరూపం 176

**అనుబంధాలు**

1. సాహిత్యం - నిబద్ధత 184
2. ముత్యాల సరములు : గురజాడ అప్పారావు 190
3. చెరచబడ్డ గీతాన్ని : భైరవయ్య 195
4. సంస్కృతం నుంచి, ఇంగ్లీషు నుంచి ఇచ్చిన ఉదాహరణలకు తెలుగు అనువాదాలు 197

చివరిమాట 201

గ్రంథసూచిక 208

పదసూచిక 216

# ఒకటి

# ఆశు సాహిత్యం

నన్నయని తెలుగు కవిత్వానికి సృష్టికర్త అనడం పరిపాటి అయిపోయింది. "మహి మున్ వాగనుశాసనుండు సృజియింపన్..."[1] అని తెలుగు కవిత్వాన్ని ప్రశంసించడం మనకి అలవాటు. గాసటబీసటే[2] చదివి గాథలు తవ్వ తెలుంగువారికి నన్నయ కవితాభిక్ష పెట్టాడనీ, ఆయన వాగనుశాసనుడనీ అనేవాళ్ళు ఇంకా వున్నారు. ఆంధ్రశబ్ద చింతామణి నన్నయే రాశాడనే వాదం వెనకబట్టినా ఆయనకు వాగనుశాసకత్వం మాత్రం నిలిచే వుంది. ఉదాహరణకి:

> ఆ యారంభ దినములలో నన్నయ ఆంధ్రభాష కొనరించిన సేవ ఇంతింతనరానిది. ఆతడు జన వ్యవహారము నందలి పదజాలమునంతను పరిశీలించి, సంస్కరించి, సంస్కృత పదములను తెలుగున వాడు పద్ధతిని నిర్ణయించి, ధారాళమైన నడకగల కొన్ని సంస్కృత వృత్తములను గ్రహించి, తన నాటికే ఉత్తమ కావ్యములతో నొప్పారుచుండిన కన్నడ వాఙ్మయము నుండి ప్రశస్త లక్షణములు సేకరించి, తెనుగున నుత్తమమైన కావ్య రచనా మార్గము తీర్చిదిద్దెను.[3]

---

1. రామరాజభూషణుడు, వసుచరిత్రము. పద్యం-10

2. గాసట బీసట ఎఱ్ఱన నృసింహ పురాణంలో వాడాడు.
"భాసుర భారతార్థముల భంగుల నిక్కమెఱుంగ నేరమిన్
గాసట బీసటే చదివి గాథలు త్రవ్వ తెలుంగువారికిన్...."
ఈ పదం కాసట బీసట అని కకారాదిగా గ్రహించి నడకుదుటి వీరరాజు గారు - అన్యభాష, తెలియనిభాష - అని అర్థం చెప్పారు. చూ. నడకుదుటి వీరరాజు, 'కాసట బీసట'; సారస్వత వ్యాసములు, సంపుటి: 2. పుటలు 168-173. గాసట బీసట అంటే గాథాసప్తశతి, బేతాళ పంచవింశతి అని అర్థం చెప్పినవారు నిడుదవోలు వేంకటరావుగారు. చూ. నిడుదవోలు వేంకటరావు, 'వీరశైవవాఙ్మయము', సారస్వత వ్యాసములు, సంపుటి! పుట 106. వేంకటరావుగారు చెప్పిన అర్థం ఒప్పుకున్నా, ఆ పదానికి (పదాలకు ?) నింద్యార్థం లేదని అనలేము. కాలక్రమాన నింద్యార్థం ఏర్పడిందని అనడం భావ్యం. ఎఱ్ఱన నాటికే ఈ నింద్యార్థం వుందా అనిపిస్తుంది.

3. దివాకర్ల వేంకటావధాని, 'ఆంధ్రవాఙ్మయ చరిత్రము'-1, పుట 565.